తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

The largest telugu daily news paper

హైదరాబాద్ 24-01-2025 శుక్రవారం సంపుటి 1. సంచిక 172

Www.dailyreport Telugu.com

Hyderabad ,Vijayawada, Tirupati, Anantapur, Karimnagar, Suryapet, Sangareddy, Medak ,Siddipet ,Eluru, Kurnool , Warangal


మహాకుంభమేళాలో ఇప్పటి వరకు 10 కోట్ల మంది స్నానాలు











# దుమ్మురేపిన తెలంగాణ బృందం..

## 1.78 లక్షల కోట్ల ఒప్పందాలు



10 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణలో 750 కోట్లతో ఇన్ఫోసిస్ విస్తరణకు ఎంవోయూ

**డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్ :**

దావోస్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న సీఎం
శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో సీఎం రేవంత్‌కు ఘనస్వాగతం
సీఎం రేవంత్ పర్యటనతో తెలంగాణకు భారీగా పెట్టుబడులు
తెలంగాణలో రూ.1.79లక్షలకోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
20 సంస్థలతో ఎంవోయూ చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం



## ఏసీబీ అధికారులకు పట్టుబడ్డా

# ఎస్‌టీవో, సబార్డినేట్

డైలీ రిపోర్ట్ రామగుండం, జనవరి 23 : ఉద్యోగ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి పింఛన్ సాంక్షన్ చేయాలని వెళ్లిన రిటైర్డు ఉపాధ్యాయుడి వద్ద రూ.10వేలు లంచం తీసుకుంటూ పెద్దపల్లి జిల్లా రామగుండం సబ్ ట్రెజరీ అధికారి, సబార్డినేట్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

- ఏసీబీని ఆశ్రయించిన రిటైర్డ్ టీచర్
- లంచం తీసుకుంటూ పట్టుబడిన రామగుండం ఎస్‌టీవో, సబార్డినేట్



ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రామగుండంలోని రిటైర్డ్ ఉపాధ్యాయుడు కన్నూరి ఆనంద్‌రావు తనకు పింఛన్ మంజూరు చేయాలని స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయానికి వెళ్లాడు. ఎస్‌టీవో ఏకుల మహేశ్వర్ రూ.10 వేలు లంచం ఇస్తేనే పని అవుతుందని చెప్పడంతో సదరు రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. గురువారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏసీబీ డీఎస్పీ వీవీ రమణమూర్తి, ఇన్‌స్పెక్టర్లు కృష్ణకుమార్, పున్నం చందర్, అధికారులు ఇచ్చిన రూ.10 వేలను తీసుకెళ్లి సదరు రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎస్‌టీవో , ఆఫీస్ సబ్ ఆర్డినేట్ రెడ్డవేన పవన్‌కు ఇచ్చాడు. అదే సమయానికి ఏసీబీ అధికారులు కార్యాలయంలో దాడులు చేయగా ఎస్‌టీవో రూ.9 వేలు, అటెండర్ పవన్ రూ.వెయ్యి తీసుకుంటూ పట్టుబడ్డారు. వీరిని కోర్టులో హాజరు పరుచనున్నారు.

# మధిరలో ఉరేసుకుని తల్లి, ఇద్దరు కుమార్తెలు ఆత్మహత్య

**డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్ :**

దొంగతనం కేసులో భర్తను పోలీసులు తీసుకెళ్లారనే అవమాన భారంతో మహిళ తన ఇద్దరు పిల్లలకు ఉరేసి, తానూ ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన ఖమ్మం జిల్లా మధిర మండలంలో విషాదం నింపింది. నిదానపురం గ్రామానికి చెందిన షేక్ బాజీ, ఫైజా ఐదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు. ఐదు నెలల క్రితం వరకు బాజీ కుటుంబంతో కలిసి ఖమ్మంలో బైక్ మెకానిక్‌గా పనిచేసేవాడు. ఇదే సమయంలో బాజీపై కొంతకాలం క్రితం పలు పోలీస్ స్టేషన్లలో బైక్, చైన్ స్నాచింగ్ దొంగతనాల కేసులు నమోదయ్యాయి. గతంలో పోలీసులు ఇతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు.బుధవారం సాయంత్రం ఇద్దరు పోలీసులు బాజీ వద్ద ఓ బైక్ తాళం తీసుకుని వెళ్లారు. ఇవాళ ఉదయం మళ్లీ వచ్చి అతణ్ణి కూడా తీసుకెళ్లారు. ఈ సమయంలో పోలీసులు వారి ఇంటిని కూడా తనిఖీలు చేశారు. బాజీ భార్య ఫైజా, అతని తండ్రిని పలు ప్రశ్నలు అడిగారు. తరువాత తండ్రి బయటకు వెళ్లిన తరువాత ఫైజా ఇద్దరు పిల్లలను ఇంట్లో రేకుల కడ్డీలకు ఉరేసి చంపి, తాను ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గమనించన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వైరా ఏసీపీ రెహమాన్ ఘటనా స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.పోలీసులు రెండు సార్లు వచ్చి బాజీతో పాటు అతని కుటుంబ సభ్యులను ప్రశ్నించడం వల్లనే అతని భార్య, ఇద్దరు పిల్లలు ఉరేసుకున్నారని వారి బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు మధిర గ్రామీణ పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.







## పోలవరం ప్రాజెక్ట్ వ్యూను పరిశీలించిన మంత్రి నిమ్మల

**డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్ :**

ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈరోజు పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. ఇటీవల ప్రారంభమైన డయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించారు. యంత్రాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న ప్రయోగశాలను సందర్శించి ప్యానల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరియల్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... పోలవరం నిర్వాసితుల అకౌంట్లలోకి ఇటీవల వెయ్యి కోట్లు జమ చేశామని తెలిపారు.



## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు నేత చంద్రహాస్ మృతి



**డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్ :**

గరియాబాద్ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కీలక నేత ప్రమోద్ అలియాస్ చంద్రహాస్ చనిపోయినట్లు భద్రతా బలగాలు ప్రకటించాయి. చంద్రహాస్ ఒడిశాతోపాటు ఈస్ట్ జోనల్ బ్యూరో ఇన్‌చార్జ్‌గా పనిచేస్తున్నారని అధికారులు వెల్లడించారు. ఆయనపై రూ.20 లక్షలకుపైగా రివార్డు ఉన్నది తెలిపారు. రెండు రోజుల క్రితం ఒడిశా-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఇందులో 16 మంది మావోయిస్టులు చనిపోయారు. వారిలో దశాబ్దాల పాటు భద్రతా దళాలకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్న మావోయిస్టు అగ్రనేత జయరాం రెడ్డి అలియాస్ చలపతి కూడా ఉన్నారు. తాజాగా చంద్రహాస్‌ను హతమార్చినట్లు పోలీసులు వెల్లడించారు.